

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 2 ఆగస్టు 2025 | 8 పేజీలు

పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి సవిత, ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పెన్షన్ అందించడం సంతోషంగా ఉంది. మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం మైదుకూరులో 35వేల పెన్షన్లు ఇస్తున్నాం కొత్తగా మైదుకూరుకు 606 నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయి అన్నారు. 4000 రూపాయల పెన్షన్ ఇచ్చే చరిత్ర దేశంలో లేదు. వైసిపి ప్రభుత్వం లో అర్హత లేని వారికి పెన్షన్ ఇచ్చారు. అర్హత లేని వారిని మాత్రమే పెన్షన్లు తీసివేశాం అది మాజీ శాసనసభ్యుడు గమనించాలి పెన్షన్లు ఇవ్వడం లేదన్నది కరెక్ట్ కాదు అర్హత ఉన్న ప్రతి

ఒక్కరికి ఇస్తాం జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఒక రూము బాడుగకు ఇచ్చారు.

2 లో

సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు
కట్టుబడి ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పేర్కొన్నారు. అనంతరాజుపేట పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉద్యాన కళాశాలలో శుక్రవారం సాయంత్రం కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు, వ్యాపారులకు జరిగిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు రైతులు, వ్యాపారులు కట్టుబడి నడుచుకోవాలన్నారు. 5వ తేదీ వరకు బొప్పాయి కిలో రూ. 9, 6వ తేదీ నుంచి రూ. 10 చొప్పున రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కలెక్టర్ నిర్ణయించారు. ధరలలో తేడా రాకూడదన్నారు. రైతులు, వ్యాపారులు సమన్వయంతో నడుచుకోవాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారులు, స్థానిక ఉద్యాన శాఖ అధికారులు బొప్పాయి ధరలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ముక్కా రూపానందరెడ్డి రంగ ప్రవేశం చేసి బొప్పాయి రైతుల సమస్యలపై తక్షణం స్పందించి రైతులతో మాట్లాడి వారి బాధలు విని వెంటనే అన్నమయ్య కలెక్టర్‌తో మాట్లాడి కలెక్టర్‌ను, రైతులను, వ్యాపారులను అందరినీ పిలిపించి అనంతరాజుపేట పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉద్యాన కళాశాలలో సమావేశ పరిచి చర్చించి బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో అపరచాణిక్యుడు ముక్కా రూపానందరెడ్డి వ్యూహం ఫలించింది. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారులు, తహశీల్దార్ అమర్‌నాథ్, అర్బన్ సిఐ హేమసుందర్ రావు, రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు, లక్ష్మిప్రసాద్ రెడ్డి, బొప్పాయి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్



రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

- సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-మైలవరం: రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం కడప జిల్లాలోని జమ్మలమడుగు పట్టణంలోని నాను బాల ఎల్లప్ప ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎక్కడ పర్యటించిన కూడా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఎందుకంటే కార్యకర్తలే తనకు శక్తి అని అన్నారు. ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు బాధ్యత, మేనిఫెస్టో కూడా అందరి మీద ఉందని అన్నారు. అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేనని అనేక సంక్షేమ పథకాలు తెదేపా చేస్తుందని వీటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. గతంలో గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై 10 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారని ఆరోపించారు.

2 లో

- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం..
- 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తాం
- ఘరానా మోసగాడు జగన్
- మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
- జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన చంద్రబాబు

- వార్త మెయిన్‌లో..

- పెద్ద చెరువు కబ్జాపై పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ పాఠశాల స్థలం ఆక్రమించినా చర్యలు శూన్యం
- వీధి రస్తాకు అడ్డంగా గోడ కట్టినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ఆక్రమణ దారులను వెంటబెట్టుకొని విచారణలో రెవెన్యూ అధికారులు

జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

విశాలాంధ్ర-సుండుపల్లె: జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేకాతర్ చేశారు,పెద్ద చెరువు కబ్జాపై పట్టించుకోని నోరుమెదపని అధికారులు. ప్రభుత్వ పాఠశాల స్థలం ఆక్రమించినా చర్యలు శూన్యం. వీధి రస్తాకు అడ్డంగా గోడ కట్టినా రెవెన్యూ అధికారులు పట్టించుకోరు. ఆక్రమణ దారులను వెంటబెట్టుకొని విచారణలో రెవెన్యూ అధికారులు రావడం గమనార్హం. ఇదంతా ఓ మారుమూల ప్రాంతం మండలం పరిధిలోని చిన్నగొల్లపల్లె పంచాయతీ పూజారివాండ్లపల్లెకు సమీపంలో పెద్ద చెరువును ఆక్రమించడంతో పాటు అందులో అక్రమంగా బోరు వేసి చెరువు స్థలాన్ని చదును చేసి పంటలు సాగు చేస్తున్నా రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులకే కొమ్ముకాస్తున్నారని అదే గ్రామానికి చెందిన పూజారి పెద్ద సుబ్బరాయుడు కుమారుడు రామాంజలు, పూజారి చిన్న సుబ్బరాయుడు కుమారుడు శ్రీనివాసులు 15 రోజులకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ కలెక్టర్ ఆదేశాలను సైతం ఇరిగేషన్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు విద్యాశాఖ అధికారులు బేకాతర్ చేస్తూ కొంతమంది ఆక్రమణదారులనే వెంటబెట్టుకొని విచారణకు వెళ్లడం విచిత్రంగా ఉంది. వివరాల్లోకి వెళితే చిన్నగొల్లపల్లె గ్రామం పూజారి వాండ్లపల్లి కు సమీపంలో గల పెద్ద చెరువు కింద సుమారు 200ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఒకసారి చెరువు నిండితే ఆయకట్టదారులు రెండు పర్యాయాలు పంటలు సాగు చేసుకునేవారు. అయితే గత కొంతకాలంగా చెరువు ఆక్రమణకు గురవుతోందని మూడు దపాలుగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.

మిగతా 2లో..



ఏపీఎల్-2025లో విజయం
రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు దే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఈనెల 8వ తేదీ నుండి విశాఖపట్నంలో జరగబోయే ఆంధ్ర ప్రీమియం లీగ్-2025 (ఏపీఎల్-2025) లో రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు అన్ని మ్యాచ్ లలో విజయం సాధించి ఛాంపియన్ గా నిలుస్తుందని అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్ మరియు రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు యజమాని శ్రీధర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

మడూరులో ఫింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం మడూరులో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. టిడిపి ఇన్చార్జి బిటెక్ రవి, మండల కన్వనరు వెన్నపూస శివమోహన్‌రెడ్డి, మండల పరిశీలకులు మారెడ్డి భరత్‌రెడ్డిల ఆదేశాల మేరకు తాను పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మిద్దె మురళీ తెలిపారు. కార్యక్రమంలో మడూరు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

టార్పాలిన్ పట్టలు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: మండలం లోని కనంపల్లి గ్రామంలోని పేద కుటుంబాలకు టార్పాలిన్ పట్టాలు షాందసాని ఫౌండేషన్ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు బండారు రాజు, రామాంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-లింగాల: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంట వివరాలను రోజువారి ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో పంట నమోదును ఆయన వ్యవసాయాధికారి రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి 2025 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన ప్రతి పంట కూడా సర్వే నంబర్ వారిగా పంట నమోదు చేయాలని అలాగే రోజు వారి ప్రణాళిక ప్రకారం పంట నమోదు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. మండల వ్యవసాయ అధికారి రమేష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రసన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోడ్లపైనే పశువులు..

తప్పని ఇబ్బందులు..

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన రహదారుల పైన పశువుల సంచారంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. పలుమార్లు పశువులు అడ్డురా కతో కిందపడిన ఘటన కూడా ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పశుపోషకులు, పశులను గ్రాసం కోసం తీసుకునే క్రమంలో తన దగ్గర ఉంటూ జాగ్రత్తగా తీసుకెళ్లాలి పలువురు కోరుకుంటున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పుల్లంపేట మండలంలోని రెడ్డిపల్లిలో ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి ఎన్టీఆర్ భరోసా ఫించన్లు అందజేసి వారిలో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ముందుకు పోతున్నామన్నారు. ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.వృద్దులు, వికలాంగులు, వితంతువులు సంతోషంగా ఉన్నారంటే అ గొప్ప మనసు ఒక్క చంద్రబాబు కే ఉందన్నారు. 4000 వేల రూపాయలు ఫించన్ అందజేసి మా ఆరోగ్యాన్ని చంద్రబాబు కాపాడుతున్నాడని ఫించన్ దారులు ప్రశంసిస్తున్నారన్నారు. నాయకులు బత్తిన వేణు గోపాల్ రెడ్డి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విమానాశ్రయంలో సీఎంకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: జమ్మల మడుగు పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకి శుక్రవారం కడప విమానాశ్రయంలో జిల్లా కు చెందిన అధికార పార్టీ నేతల నుండి ఘ న స్వాగతం లభించింది. టిడిపి రాష్ట్ర ఉపా ధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి చంద్రబాబుకు పుష్ప గుచ్చాలు అందజేసి నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

మొదటి పేజీ తరువాయి

అయితే పూజారి వాండ్లపల్లెకు చెందిన ముద్దం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు చెరువు స్థలాన్ని సుమారు ఎకరాకు పైగా ఆక్రమించి చెరువులోనే అక్రమంగా బోరు వేసి దర్జాగా పంటలు సాగు చేసుకుంటున్నా ఇటు ఇరిగేషన్ అధికారులు గానీ, అటు రెవెన్యూ అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. వీరికి తోడు చెరువు చుట్టుపక్కల పలువురు ఆక్రమణ దారులు చెరువు స్థలాన్ని ఆక్రమించడంతో చెరువు నీటి స్టోరేజీ తగ్గిపోయి పూర్తిస్థాయి ఆయికట్టుకు నీరు అందడం లేదని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. అంతేగాక పూజారివాండ్లపల్లెకు చెందిన ముద్ధం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు గ్రామానికి పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని సైతం ఆక్రమించి మామిడి చెట్లు,టెంకాయ చెట్లు నాటి పంటలు సాగు చేస్తుండడంతో పిల్లలకు ఆటస్థలం లేక అల్లాడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఈ విషయంపైన విద్యా శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోగా ఆక్రమణదారులకు కొమ్ము కాస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి తోడు గ్రామంలో తాతల కాలం నుండి ఎద్దుల బండ్లు,మనుషులు నడిచే వీధి రస్తాను సైతం ముద్ధం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు ఆక్రమించి దారికి రెండు వైపులా అడ్డంగా గోడలు కట్టి దారి లేకుండా చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు వారు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆక్రమణలను తొలగించాల్సిన రెవెన్యూ అధికారులు, విద్యాశాఖ అధికారులు వాటిని పక్కన పెట్టేసి ఆక్రమణదారులు

అండగా నిలుస్తూ పట్టా స్థలంలో దారి ఇవ్వాలంటూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పూజారి రామాంజలు,పూజారి శ్రీనివాసులు మూడు పర్యాయాలుగా జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు.కావున జిల్లా ఉన్నతాధికారులు ముద్దం సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు చేస్తున్న ఆక్రమణలపైన, దౌర్జన్యాలపైన వారికి అండగా నిలుస్తున్న అధికారులపైన విచారణ చేపట్టి పెద్ద చెరువు ఆక్రమణలను, ప్రభుత్వ ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలం ఆక్రమణలను,వీధి రస్తా ఆక్రమణలు తొలగించి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. అయితే ఫిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ పాఠశాల స్థలం ఆక్రమణ వీధుల ఆక్రమణ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులతో పాటు సుండుపల్లి మండల రెవెన్యూ అధికారులకు విద్యాశాఖ అధికారులకు ఆదేశించినప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం ఆ అధికారులు లెక్కచేయడం లేదు.

రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

పోలవరం ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారు చేశారని రాష్ట్రంలోని రోడ్లన్నీ కూడా గుంతలమయం అయ్యాయని మన ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో రాష్ట్రంలోని గుంతలన్నీ పూర్తి చేశామని పోలవరం ప్రాజెక్టు పరుగులు పెడుతోందని అన్నారు. కార్యకర్తలు కష్టపడితేనే పార్టీ అధికారంలోకి వస్తుందని కష్టపడిన వారికే తగిన ఫలితం ఉంటుందని కాబట్టి కార్యకర్తలు అందరూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో బటన్ నొక్కి కార్యక్రమం ఉండేదని ఆ బటన్ నొక్కుడు వైకాపా కార్యకర్తలకు మాత్రమేనని కానీ మనం బటన్ నొక్కకుండానే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని చెప్పారు. పెన్షన్ పథకంలో భాగంగా గత ప్రభుత్వం కంటే ప్రస్తుతం మనం 4000, 6000, 10000, 15000 చొప్పున పంపిణీ చేస్తున్నామని ఒక్క పెన్షన్ పథకానికే భారీగా ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. పార్టీ నాయకులు బేషజాలకు పోకుండా కార్యకర్తలు అందరిని కూడా కలుపుకుని వెళ్లాలని సూచించారు. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే నాయకులను వదులుకునేందుకు పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని నాయకులను హెచ్చరించారు. కార్యకర్తల సంక్షేమానికి త్వరలోనే ప్రణాళిక తయారుచేసి వారి అభివృద్ధి కృషి చేస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సావిత్రమ్మ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ భూపేష్ రెడ్డి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి సవిత, ఎమ్మెల్యే పుట్టా

మొదటి పేజీ తరువాయి

యాక్షన్‌లో తీసుకున్న రూము లో రొయ్యలు చాపలు చికెన్ వంటివి అమ్మడం ఏంటి పక్కనే స్కూలు ఉండటం వల్ల చాలా ఇబ్బంది. వారిపై మాకు కచ్చలేదు. ఈడమడక వద్ద రోడ్లో డాబాను తీసేస్తే విమర్శిస్తున్నారు. ఆ డాబా వద్ద ఎంతోమంది చనిపోయారు. మేము ఎవరి కడుపు కొట్టము కచ్చా సాధింపు చేయుము అభివృద్ధి చేస్తున్నము సలహాలు ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తాం అన్నారు. మైదుకూరు అభివృద్ధికి సీఎం చంద్రబాబు 220 కోట్లు హామీ ఇచ్చారు 100 కోట్లు శాంక్షన్ ప్రాసెస్ జరుగుతున్నాయి.కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తాం తప్ప కచ్చ సాధింపు మా ఆలోచన లేదు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ పీ రవీంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, బిఎన్ శ్రీనివాసులు, పాల మాభు, మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఎల్-2025లో విజయం రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు దే

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం కడపలో గల వైయస్ రాజారెడ్డి ఎసిఏ స్టేడియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 8వ తేదీ నుండి వైజాగ్ లో ఆంధ్ర ప్రీమియం లీగ్- 2025 మ్యాచ్ లు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఏపీఎల్- 2025లో రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు పాల్గొంటుందని చెప్పారు. కడప లోని వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో రాయల్స్ ఆఫ రాయలసీమ జట్టు సాధన చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ వరకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు క్రీడాకారులు ఇక్కడే సాధన చేస్తారన్నారు. ఆరవ తేదీ జట్టు సభ్యులందరూ వైజాగ్‌కు బయలుదేరి వెళ్తారన్నారు. వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో సాధన చేసుకునేందుకు అన్ని వసతులు అద్భుతంగా ఉన్నాయన్నారు. సపోర్టు కూడా బాగుందన్నారు. రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు హీరోలు చాలా స్ట్రాంగ్ గా ఉన్నారని, ఏ పీ ఎల్- 2025 ఛాంపియన్స్ గా జట్టును నిలబెడతారు అన్న ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఈనెల 9వ తేదీన మొదటి మ్యాచ్ విజయవాడ సన్ షైన్ జట్టుతో రాయల్స్ ఆఫ రాయలసీమ జట్టు ఆడబోతుందన్నారు. మొదటి మ్యాచ్ లోనే విజయం సాధించి తమ జట్టు ముందుకు దూసుకు వెళుతుందని అన్నారు. వైయస్ రాజారెడ్డి ఏ సి ఏ స్టేడియం కమిటీ చైర్మన్ ఆర్. శ్రావణ్ రాజ్ రెడ్డి మాట్లాడుతూ కడప స్టేడియంలో కూడా ఐపీఎల్ మ్యాచ్ లు నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు. క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే సీజన్లో వుమెన్ ఏ పీ ఎల్ మ్యాచ్ లు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు హెడ్ కోచ్ పైడికాల్వ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఐపీఎల్ -2025 మ్యాచ్ లలో తమ జట్టు తప్పక విజయం సాధిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అందుకు తగ్గట్టుగా జట్టు క్రీడాకారులకు శిక్షణ లో తగు మెలకువలు, జాగ్రత్తలు ఇస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు సహాయజమాని రాజారెడ్డి, రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు క్రీడాకారులు రషీద్, పైలా అవినాష్ పాల్గొన్నారు.

నాటు సారా రహిత గ్రామాలే లక్ష్యం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని మాచిరెడ్డి గారిపల్లె పంచాయతీలోని చిన్నబిడి కి, మడితాడు పంచాయతీలోని వనరాచపల్లి బిడికి, ముడుంపాడు పంచాయతీ ఆరోగ్యపురంలోని గ్రామపంచాయతిలలో నాటు సారా రహిత గ్రామాలు గీన్ విలేజ్‌లుగా ధృవీకరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంబించిన నవోదయం2.0 కార్యక్రమంలో బాగంగా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అన్నమయ్య జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూఅధికారి, గ్రామ కమిటీ సబ్యులు పోలీసుశాఖ స్వయంతో సహాయ సహకారంతో కొన్ని నెలలుగా నాటు సారా రహిత గ్రామాలుగా మార్చుటకు దాడులు జరిపి నాటు సారా తాగడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించి పాత ముద్దాయులను అనుమానితులను బైండ్‌ఓవర్ చేయడం ద్వారా గ్రామం నందు పూర్తి స్టేజ్ సారాను అరికట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామం నందు సారా తయారీ, రవాణా, అమ్మకములు, లేకుండా చేసేమన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ హుస్సేన్ బాష పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా గ్రూప్ సభులు, గ్రామ పెద్దలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన బలిజ సంఘం సభ్యులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రొద్దటూరుకు వచ్చిన సందర్భంగా కొవ్వూరు గ్రాండ్ లో బలిజ సంగం ప్రెసిడెంట్ మంచి రాజా మరియు సంఘ సభ్యులు జయశంకర్, ఘంటసాల వెంకటేశ్వర్లు, తుపాకుల చంద్ర మౌళి, గుమ్మటమయ్య, రిటైర్డ్ ఎస్ శంకర్, జనసేనా శివలు కలిశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో చేయాలని, అదే విధంగా గండికోటలో శ్రీ కృష్ణదేవరాయల 100 అడుగుల విగ్రహాన్ని కూడా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయాలని మంత్రికు వినతి పత్రం అందజేశారు. అందుకు మంత్రి ఈ ఆగస్టు 6వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఖచ్చితంగా ఆమోదించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం మంత్రిని శాలువా కప్పి సన్మానం చేశారు.

5 నుంచి వై వి యు డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల రెండవ సెమిస్టర్ విద్యార్థులకు ఈనెల 5వ తేదీ నుంచి ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వైవియూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కెఎస్వి కృష్ణారావు వెల్లడించారు. బిఏ, బీకాం, బీఎస్సీ, బి.బి.ఎ, బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ కోర్సులకు సంబంధించిన 2వ సెమిస్టర్ విద్యార్థులు హాజరుకావాలని ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాల విద్యార్థులు యోగివేమన విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఏపీజే అబ్దుల్ కలాం భవనంలో పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను చదువుతున్న కళాశాల నుంచి పొందాలని సూచించారు.

వైసిపి పార్టీకి ఎంపీపీ రాజీనామా

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నాయకునిగా గుర్తింపు పొందిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గా, చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి కొనసాగుతూ ఇటువల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటూ మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగంగానే ఆయన వెంట నడచాలని నిన్నటి రోజున మైదుకూరు సభ్యులుపుట్టా సుధాకర్ యాదవ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాలతో సాలవులతో సత్కరించారు, అనంతరం శుక్రవారం, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సభ్యతానికి రాజీనామా లెటర్ ను పార్టీ అధినేత, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, శెట్టిపల్లి రఘురామిరెడ్డి వైసిపి జిల్లా, అధ్యక్షులు, రవీంద్రనాథ్ రెడ్డి కి పార్టీ సభ్యత్వానికి, రాజీనామా లెటర్ ను ప్యాచ్ లో పంపించినట్లుగా, త్వరలో తెలుగుదేశం పార్టీలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షంలో చేరుతున్నట్లుగా సమాచారం తెలిసింది.

ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు శ్రేయస్కరం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని సూపర్వైజర్ దాదిబి అన్నారు. తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం చింతకుంటవాండ్లపల్లి అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంను నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి నుంచి ఏడో తేదీ వరకు మండల, గ్రామ స్థాయిల్లో తల్లిపాల వారోత్సవాలను ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలనీ ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు.అంతకుముందు మంది గర్భిణులకు సీమంతం నిర్వహించి చీరలు, పండ్లు, పసుపు కుంకుమ, బాలామృతం, రేషన్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ దాది బి కార్యకర్త అయిషా, స్వప్న హెల్త్ సూపర్వైజర్ మనీ ఆశా వర్కర్లు ఏఎన్ఎం స్వప్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం

విశాలాంధ్ర - బద్వేలు : విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు. బద్వేల్ పట్టణం ోని స్థానిక జేవీ భవనం నందు విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న ఏడి కార్యాలయం ముందు నిరసన కార్య క్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు కార్యవర్గ సభ్యులు పివి రమణ ఇమ్మానియేల్ పడిగే వెంకటరమణ జివిఎల్ నరసింహ విజయమ్మ పట్టణ నాయకులు నాగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై జగన్ మాటలను ఖండిస్తున్నాం

టీడీపీ జిల్లా అధికారం ప్రతినిధి మన్సూర్ అక్బర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసి పెట్టు బడులు తెచ్చే ప్రయత్నంలో ఉంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కక్ష్య కట్టే ప్రయత్నంలో ఉన్నారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్బంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి అంటే చంద్రబాబు కు సరిపోదు అని అందుకే ఎంపీ మిదున్ రెడ్డి ని జైల్లో పెట్టారని ప్రజలను నమ్మబలికే మాటలు మాట్లాడుతున్నారని వారి మాటలను ఖండిస్తున్నామని అన్నారు. లిక్కర్ స్కామ్‌లో మిథున్ రెడ్డికి సంబంధం ఉంది గనుకనే సిట్ అధికారులు దోషిగా చేసి అరెస్ట్ చేశారని పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి మీద కక్ష్య ఉంటే వారి కొడుకును ఎందుకు అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కక్ష్య లకు పోయే వ్యక్తి కాదని దేశం లో ఎవ్వరిని అడిగిన చెపుతారని స్పష్టం చేశారు. టీడీపీ ప్రభుత్వం అరెస్ట్ చేస్తున్న వారు అమాయకులు అయితే వైస్సార్ సీపీ కోర్ట్ ల ద్వారా న్యాయం పొందాలని తెలిపారు. వైసీపీ వారు అమాయకులు అయితే కోర్ట్ తప్పు అని నిర్దోషులుగా ప్రకటిచ్చినది ఒక్కటన్నా ఉందా అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నక్కకు నాగలోకానికి తేడా ఉందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కంటే చంద్రబాబు నాయుడు రెండు మూడు సంవత్సరాలు పెద్దవాడు అని క్లాస్మెంట్ కాదని స్పష్టం చేశారు. వైసీపీ వారు మాట్లాడే మాటల్లో నిజం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వానికి ప్రజలు 5 సంవత్సరాలు పరిపాలించండి అని ప్రజలు అధికారం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల కు సంక్షేమము అందిస్తూనే అభివృద్ధి, ఉద్యోగ అవకాశలు కల్పిస్తున్నారని ఇలాంటివి పట్టించుకోమన్నారు.

వృద్ధులను ప్రతిష్టాత్మకంగా పింఛన్లు పంపిణీ

సచివాలయం అధికారులతో తెదేపా నేతలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలో అన్ని పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, వివిధ రకాల పింఛన్లను ఒకటో తేదీనే రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా పింఛన్లు పంపిణీకి పంచాయతీ సచివాలయం సిబ్బంది, కలిసి తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఆయన సొంత పంచాయతీలో చంచెయ్యగారిపల్లె, గ్రామంలో ఉదయం తెల్లజామునే వివిధ రకాల వారి చేతుల మీదుగా పింఛన్లను, పంపిణీ అదేవిధంగా రేకలకుంట పంచాయతీ ఉన్న గ్రామా గ్రామాలలో, తెలుగుదేశం యువ నాయకులు, కానాల మల్లికార్జునరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు, అదేవిధంగా అన్ని గ్రామాలలో అధికారులు తెదేపా నాయకులు కార్యకర్తలు కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివిధ రకాల పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని ప్రతి నెల ఒకటో తేదీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న, ఒకటో తేదీని పింఛన్లను ఏదో రకాల పింఛన్లు ఉదయం 6 గంటలకే సచివాలయం సిబ్బంది ద్వారా, ప్రతిష్టాత్మకంగా పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించాలన్నారు అదేవిధంగా మైదుకూరు నియోజకవర్గంలోనే అన్ని మండలాలలో గ్రామాల అభివృద్ధి కోసం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తను ఎంతో కృషి చేస్తున్నారని నియోజకవర్గ సమస్యలు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారన్నారు బి మఠం మండలం అభివృద్ధిలో భాగంగా నవోదయ పాఠశాలకు ఎంతో కృషి చేశారని త్వరలో పాఠశాల భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారని వారు తెలిపారు కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్ యాదవ్ నాగయ్య యాదవ్, ఇల్లూరి లక్ష్మిరెడ్డి, ఓబుల రెడ్డి, పింఛన్లు లబ్బిదారులు,తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని

కరెంట్ ఆఫీస్ వద్ద నిరసన ధర్నా

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : విద్యుత్ ఛార్జీల పెంచడం, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి కేశవులు పట్టణంలోని ప్రతి షాపు యజమానులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను వ్యతిరేకించాలని కరపత్రాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక పోరుమామిళ్ల గ్రామపంచాయతీ నుండి ప్రతి షాపు యజమాని మంగళవారం జరిగే ధర్నాకు సంఘీభావం తెలియజేయాలని అలాగే ఈ నిరసన ధర్నాకు మండలంలోని ప్రతి ఒక్కరూ కూడా హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. అలాగే రాష్ట్రంలో సంవత్సరానికి స్మార్ట్ మీటర్ల వలన వచ్చే ఆదాయం, ఆదాని ఆస్తులు పెంచేందుకు బిజెపి ప్రభుత్వం గతంలో పని చేస్తున్నది. గతంలో వైసీపీ పార్టీ,, ప్రస్తుతం పని చేసిన టిడిపి పార్టీ కూడా రెండు పార్టీలు ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడంలో ముందు వరుసలో ఉన్నాయని వారన్నారు అలాగే గత ప్రభుత్వం తొమ్మిది సార్లు పెంచడం, ఈ ప్రభుత్వం ఒకేసారి విద్యుత్ స్మార్ట్ మీటర్ల కోసం సర్చ్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ ఆపాలని వారు కోరారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి వాటి వల్ల నష్టం జరుగుతుందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పిన మాటలు నీటి మాటలేనా అని వారన్నారు. రాష్ట్ర ప్రజలకు మండల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు పరచకపోతే భవిష్యత్తులో పార్టీలకు పుట్ట గతులు ఉండవని వారు అన్నారు. ఐదో తేదీ మంగళవారం జరిగే నిరసన ధర్నాకు దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, మండల ప్రజలు ప్రతి ఒక్కరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు మండల ప్రజానీకానికి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ, ఇన్సాబ్, మహిళా సంఘాలు తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు. సనమాల చెన్నయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి సఫా, చాంద్ భాష, విష్ణు, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, వెంగయ్య, విశ్వాసమ్మ, షాహిదా, ఆదెమ్మ, గురమ్మ బాలమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు సంజీవని

విశాలాంధ్ర-కలికిరి: తల్లిపాలు బిడ్డకు సంజీవని అని సిడిపివో భారతి అన్నారు. ప్రతీ తల్లీ శిశువుకు ప్రసవం ఐన అరగంట లోపే పాలు పట్టించాలని సూచించారు. మండలంలోని మేడికుర్తి పిహెచ్‌సిలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, గిరిజమ్మ, ఐసిడిఎస్ సూపెర్వైజర్ అరుందతి, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద శనివారం సంధర్భంగా నేడు మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా పుణ్య కార్యక్రమంలో మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: గుర్రంకొండ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం మారక ద్రవ్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ హెడ్ కానిస్టేబుల్, ప్రిన్సిపాల్ కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లు క్రమశిక్షణతో ముందుకు మెలగాలని నేటి సమాజానికి ఆదర్శంగా విద్యార్థుల నిలిచాలని కోరారు. విద్యార్థిని సెల్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు. కళాశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అధ్యాపకుల విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తగా 124 వితంతు పింఛన్లు మంజూరు

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: పెద్ద తిప్ప సముద్రం మండలంకు 124 వితంతు పింఛన్లు మంజూరైనట్లు ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. ఈ పింఛలను శుక్రవారం అధికారులు ప్రజాప్రతినిధులు పింఛన్ లబ్ధిదారులకు నగదును పంపిణీ చేశారు. పి టి యం గ్రామం లో సర్పంచ్ శంకర, టిడిపి మండల స్థాయి నాయకుడు కట్టా సురేంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు సూరి, చిన్న, స్కూల్ చైర్మన్ రాము నాయకులు బంధార్ల వెంకటరమణ, నంది మూర్తి, కత్తి హరి, సికిందర్ కత్తి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

3న కడప మాజీ ఎంపీ, కమ్యూనిస్టు యోధుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి 39వ వర్ధంతి

- ఎర్రముక్కపల్లె సర్కిల్‌లో ఘనంగా నివాళులర్పించనున్న కమ్యూనిస్టు శ్రేణులు,అభిమానులు..
- కరపత్రాల విడుదలలో సిపిఐ కడప నగర కార్యదర్శి యన్ వెంకట శివ..

విశాలాంధ్ర-కడప రూరల్: స్వాతంత్ర సమరయోధులు, పేదల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన ప్రజా సేవకుడు ఎద్దుల ఈశ్వరరెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా ఈనెల 3వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు ఎర్రముక్కపల్లె సర్కిల్లో ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రముక్కపల్లెలో స్థానిక సిపిఐ నాయకులతో కలిసి ఎద్దుల ఈశ్వర్ రెడ్డి వర్ధంతి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ 1952 నుంచి 1977 వరకు నాలుగు సార్లు కడప పార్లమెంటు సభ్యునిగా, ఒకసారి ఎమ్మెల్సీగా ప్రజలకు విశేష సేవలు అందించిన మహోన్నత వ్యక్తి ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అన్నారు. 25 సంవత్సరాల ప్రజాప్రతినిధిగా రాయలసీమ కరువు నివారణ కోసం, కడప జిల్లా అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిర్విరామ కృషి చేశారన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి, జాతీయోద్యమ ప్రభావంతో కమ్యూనిస్టుగా మారి తను నమ్ముకున్న సిద్ధాంతాలను తుది శ్వాస వరకు పాటించి ప్రజలే ధ్యాసగా, అభివృద్ధే శ్వాసగా పరితపించిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ ఎద్దుల ఈశ్వరరెడ్డి చిరస్మరణీయుడన్నారు. వారి జీవితం నేటి తరానికి ఆదర్శమని ఈనెల మూడవ తేదీనఆదివారం ఉదయం 10 గంటలకు ఎర్రముక్కపల్లె సర్కిల్లో జరిగే ఎద్దుల ఈశ్వరరెడ్డి వర్ధంతి నివాళులర్పించే కార్యక్రమంలో భాగస్వామ్యమై వారి ఆశయాలకు పునరంకితమయ్యేందుకు కమ్యూనిస్టు శ్రేణులు, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొంటున్నట్లు వారి పేర్కొన్నారు. సిపిఐ ఎర్రముక్కపల్లి నాయకులు నాగార్జున రెడ్డి, వేముల ఓబులేసు, రామకృష్ణ, సిపిఐ నగర సహాయ కార్యదర్శి లు ఉద్దే మద్దిలేటి, శంకర్ నాయక్ కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి, నాగిరెడ్డి, శివ నాగేంద్ర, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు దిశా నిర్దేశం చేసిన జిసిడిఓ దార్ల రూత్ ఆరోగ్య మేరి..

విశాలాంధ్ర-కడప: కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్స్‌కి గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ దార్ల రూతు ఆరోగ్య మేరి కడుపలో కౌన్సిలర్స్ తో జరిగిసమావేశంలో వారి డ్యూటీ విషయంలో దిశా నిర్దేశం చేశారు. ఈ కౌన్సిలర్స్ ని ఎడ్సెల్ న్యూఢిల్లీ వారి ద్వారా సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో పాఠశాలలో కేటాయించడం జరిగింది. వీరికి మినిమం 18 నుండి 20 వరకు పాఠశాలలను కేటాయిస్తారు. వీరికి కేటాయించిన పాఠశాలలను సందర్శించి ఒక్కొక్క పాఠశాలలో మూడు రోజులు పాటు విద్యార్థులకు కెరీర్, మెంటల్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. వీరికి ఆయా పాఠశాలలో రోజుకు నాలుగు పీరియడ్లు కేటాయించవలసిందిగా ఆయా మండలాల విద్యాధికారి ఉందును, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పత్రికా మూలకంగా విజ్ఞప్తి చేయుచున్నారు.

విద్యార్థులకు అవగాహన పోటీలు.. విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: సమాచార హక్కు చట్టంపై విద్యార్థి దశలో అవగాహన వల్ల భవిష్యత్తులో ప్రయోజనకరమని ప్రిన్సిపల్ డాక్టర్ వేముల సలీం భాష, ఆర్.టి.ఐ పరిశోధకులు యోగి వేమన విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ అధ్యాపకులు డా. తుమ్మలూరు సురేష్ బాబు పేర్కొన్నారు.ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కడపలో నోడల్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 పై ఇంటర్-కళాశాల పోటీలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాచారం హక్కు చట్టం (ఆర్‌టిఐ యాక్ట్) 2005 అమలులోకి వచ్చిన 20వ ఏళ్లు అవుతున్న నేపథ్యంలో 20 వసంతాల ఉత్సవం (వైసెన్నియల్ సెలబ్రేషన్స్) సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వేముల సలీం భాష, ఆర్.టి.ఐ పరిశోధకులు యోగి వేమన విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ అధ్యాపకులు డా.తుమ్మలూరు సురేష్ బాబు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ ఎం.శాంత పోటీలను ప్రారంభించారు. సమాచార హక్కు చట్టం చారిత్రక నేపథ్యం గురించి డాక్టర్ సురేష్ బాబు అవగాహన కల్పించారు.చట్టంపై అవగాహన కలిగి ఉండటం ఎంత ముఖ్యమో శాంత వివరించారు.జిల్లాలోని 7 ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులువ్యాసరచన, ఉపన్యాసం, చర్చ (డిబేట్), క్విజ్ పోటీలు ఆర్టిఐ యాక్ట్ ప్రాముఖ్యత, పారదర్శకత, ప్రజా బాధ్యతలపై దృష్టి అంశాలపై పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో మొదటి స్థానంలో ఎస్ నరసింహ(ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు), ఉపన్యాసంలో మొదటి స్థానంలో కే మౌనిక రత్న(ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల), డిబేట్ విభాగంలో మొదటి స్థానంలో షేక్ జేబా, అఖిఫా బాటల్ (ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల (అటానమస్) కడప), క్విజ్ లో మొదటి స్థానంలో పూజిత, కీర్తి, సాలమ్మ, (ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల) విజేతలుగా నిలిచి జోనల్ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వైవీయూ జర్నలిజం శాఖ అధ్యాపకులు డా. తుమ్మలూరు సురేష్ బాబు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ ఎం. శాంత పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

65మంది దాతలు రక్తదానం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతి చారిటబుల్ ఆశ్రమంలో శుక్రవారం సుమారు 65 మంది దాతలు రక్తదానం చేశారు. ఆశ్రమం వార్షికోత్సవం పురస్కరించుకుని నిర్వాహకులు మూలి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, జెన్‌టియు, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, మానవతా స్వచ్ఛంద సంస్థ సాంబశివా రెడ్డి, కొండారెడ్డి, రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ భార్గవ్, లింగాల ప్రాథమిక వైద్యాశాల మెడికల్ అధికారి ప్రసన్న కుమార్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ ఉప ఎన్నికలో విజయం తథ్యం

డిసిసి ప్రెసిడెంట్ విజయజ్యోతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌పార్టీ విజయం తథ్యమని డిసిసి ప్రెసిడెంట్ విజయజ్యోతి ఆశాభావం వ్యక్తంచేశారు. కడప జెడ్పి ఆఫీసులో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల కాంగ్రెస్ పార్టీ తరఫున అనిల్ కుమార్ రెడ్డి ,శివ కళ్యాణ్ రెడ్డి జడ్పిటిసి ఉప ఎన్నికకు నామినేషన్ వేసే కార్యక్రమంలో ప్రక్రియలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ జెడ్పిటిసి ఎన్నికల తోనే పూర్వ వైభోగం వస్తుందని కాంగ్రెస్ పార్టీ తరఫున రాజశేఖర్ రెడ్డి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు అవన్నీ కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే పడతాయని అదే బాటలోనే మా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది జెడ్పిటిసి ఖచ్చితముగా కాంగ్రెస్ పార్టీ దే విజయం అని ప్రజలు కూటమి ప్రభుత్వంపై విసుకు చెందారు వైసిపి పార్టీకి గతంలో చూసిన అనుభవాలు చాలు ఇంకా అని వారికి ప్రజలు ఓట్లు వేయరు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓట్లు వేసి గెలిపిస్తారని ఇకముందు కాంగ్రెస్ పార్టీ పులివెందుల జడ్పిటిసి విజయంతోనే మొదలవుతుందని పులివెందుల అంటే రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే పులివెందుల నియోజకవర్గం అన్న పేరు మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి కచ్చితంగా గెలవాలని ప్రజలు అనిల్ కుమార్ రెడ్డిని జడ్పిటిసి గా గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నాయకులు ధ్రువ కుమార్ రెడ్డి, గౌస్ పీర్, శివ మోహన్ రెడ్డి, ఇర్ఫాన్, అలీ ఖాన్, సిరాజుద్దీన్, సంజయ్ కాంత, సుశీల్‌కుమార్. విజయ్‌కుమార్, మైనుద్దీన్, గంగయ్య, రహమతుల్లా, మామిళ్ళ బాబు, హరిప్రసాద్, సిద్ధిక్ సుల్తాన్ పాల్గొన్నారు

బయటి ప్రాంతాలకు పందులు తరలింపు

- కమిషనర్ శేషఫణి చర్యలపై హర్షం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: పట్టణంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ స్థానికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న నేపథ్యంలో ప్రజల ఫిర్యాదులపై వాటి యజమానులతో కమిషనర్ శేషఫణి పలు దపాలు సమావేశం నిర్వహించారు. పందులను బయట ప్రాంతాలకు తరలించేలా ఆగస్టు ఒకటవ తేదీ చివరి గడువు విధించారు. ఇష్టానుసారం పందులను వీధుల్లోకి వదిలితే చట్టపర చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో పందులను వాటి యజమానులు శుక్రవారం వాహనాల ద్వారా బయటి ప్రాంతాలకు తరలించారు. ప్రజల ఫిర్యాదులు, వినతుల పై కమీషనర్ శేషఫణి తీసుకున్న చర్యల పట్ల ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

భాష్యం స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్: నగరంలోని కాలేజ్ సమీపంలో ఉన్న భాష్యం స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిపై స్కూల్ కరస్పాండెంట్ అయిన నాగ సుబ్బారెడ్డి భౌతిక దాడికి పాల్పడ్డాడు. విద్యార్థికి కంటికి గాయమై కన్ను పోయే స్థితికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శివ నాగేంద్ర డిమాండ్ చేశారు. విద్యార్థి పై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో శుక్రవారం స్కూలును సందర్శించి యాజమాన్యాన్ని నిలదీయగా జరిగిన విషయం వాస్తవమని అంగీకరించి వివరాలను గోపెయంగా ఉంచారన్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థి ఇలాంటి భౌతిక దాడికి పాల్పడిన యాజమాన్యుడిపై మండిపడుతూ ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

తలిపాలు శిశువు ఆరోగ్యానికి మంచిది: సీడీపీవో

విశాలాంధ్ర-పులివెందుల: తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఐసిడిఎస్ సీడీపీవో సునీత పేర్కొన్నారు. పులివెందుల 3సెక్టార్‌లోని క్రిస్టియన్ లైన్ 2 అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన తలిపాల వారోత్సవం కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అమృతం వంటివని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, అప్పుడే పుట్టిన శిశువుకి ముర్రు పాలు మొదటి టీకాతో సమానం అని, అలాగే శిశువుకి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, డబ్బాపాలు త్రాగించరాదని, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు తల్లిపాలు సరిగా తాగలేరని, అటువంటి పిల్లలకు తల్లిపాలు తాగించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంతో పాటుగా గర్భాశయ, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తల్లులు ఆరోగ్యంగా ఉండగలరని పేర్కొన్నారు..

ఎల్‌వీపీఈఐలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఐ బ్యాంక్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప: స్థానిక రాజశేఖర్ రెడ్డి ప్రాంగణంలో ఉన్న ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో శుక్రవారం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఐ బ్యాంక్ ప్రారంభించారు. ఎల్ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఐ బ్యాంక్ విస్తరణ పరిధిలో ఇది అయిదవది. ఈ నేత్ర బ్యాంక్ నకు అవసరమైన పరికరాలను ఇన్ఫోసిస్ సమకూరుస్తుంది. ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల మౌలిక సదుపాయాలను అందిస్తుంది. కడప లోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల వద్ద ప్రారంభించిన హాస్పిటల్ కార్నియా రిట్రీవల్ ప్రోగ్రాం (హెచ్‌సీఆర్‌పీ) ద్వారా స్వచ్ఛంద నేత్ర దానములు మరియు విరాళములను ఇన్ఫోసిస్ ఐ బ్యాంక్ సేకరిస్తుంది. ఈ నేత్ర బ్యాంక్ ఈ పరిసర ప్రాంతాల ప్రజల కార్నియా మార్పిడి చికిత్స అవసరాలను తీరుస్తుంది. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నేత్ర బ్యాంక్ ప్రారంభోత్స కార్యక్రమంలో వైయస్సార్ కడప జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, స్పెషల్ కలెక్టర్ ఎస్. నిత్యానంద రాజు, రిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కెవిఎస్ వెంకటేశ్వర రావు, వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ రామ గిద్దయ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల కార్యక్రమంలో ఇన్ఫోసిస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రస్టీ సునీల్ కుమార్ ధరేశ్వర్, ఇన్ఫోసిస్ హెడ్ మనీషా సాబూ ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్, నెట్ వర్క్ డైరెక్టర్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ డాక్టర్ ప్రవీణ్ కృష్ణ వడ్డవల్లి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్ ఎమిరేట్స్ రామం ఆత్మకూరి, ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల రాజశేకర్ రెడ్డి క్యాంపస్ హెడ్ డాక్టర్ కావ్య మాధురి బెజ్జంకి, నెట్ వర్క్ అసోసియేట్ డైరెక్టర్ ఐ బ్యాంక్ హరిహరన్ ఈ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. నేత్ర బ్యాంక్ ప్రారంభోత్సవ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కడప ప్రాంగణంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నేత్ర బ్యాంక్ ఆవిష్కరించటం జిల్లా ఆరోగ్య సంరక్షణకు అదనపు విలువ జోడిస్తుందన్నారు. ఇది కార్నియా మార్పిడి అవసరాలను అందుబాటులోనికి తెచ్చి, అనేక మంది జీవితాలలో వెలుగులు నింపుతుందన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు. ఈ అత్యాధునిక ఐ బ్యాంక్‌ను స్థాపించడంలో ప్రసాద్ నేత్ర వైద్యశాలతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉంద ని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రస్టీ సునీల్ కుమార్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ హెడ్ మనీషా సబూ అన్నారు. ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ పట్ల కృతజ్ఞతలు వ్యక్త పరుస్తూ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో టామూ అవసరమైన వారికి చేరువై, నేత్ర సంరక్షణ చర్యలు చేపట్టుటకు, నివారించ దగిన అంధత్వాన్ని తొలగించుట కు మాదార్శ్యని కత నిరూపణకు దోహదపడు తుందని చెప్పా రు. మా దార్శనికతకు మద్దతు అందించు టకు ముందుకు వచ్చిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్ కు మా ధన్యవాదాలు అన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ కృష్ణ వడ్డవల్లి మాట్లాడుతూ నేత్రదానం మరియు కార్నియా మార్పిడి విధానాలు చేపట్టే మా ప్రయత్నాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఐ బ్యాంక్ స్థాపన ఒక కీలకమైన ముందడుగు" అని అన్నారు.

ఘనంగా తులసిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్ తులసిరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డికి కాంగ్రెస్ నాయకుల తో పాటు పార్టీలకతీతంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పులివెందుల ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, డాక్టర్ సుబ్రమణ్యం, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, పూల నజీర్, పులివెందుల, లింగాల, వేంపల్లి, వేముల, చక్రాయపేట మండల శాఖల అధ్యక్షులు అనిల్‌కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి,రామ కృష్ణ, వెంకటేష్, రామాంజనేయరెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్య శర్మ,, అత్తింజేరి శ్రీనాథ్, డాక్టర్ భాషా , అమర్ నాథ్ రెడ్డి, సాయి, ఉత్తన్న, జయరామిరెడ్డి, జిలానీ ,రమణమ్మ, నాగరాజు ,రమణ,రమేష్, మేదర రవి, భాస్కర రెడ్డి, డాక్టర్ సుబ్బా రెడ్డి, రమేష్,(శీనివాస రెడ్డి, మోహన్ రెడ్డి, గఫార్, బద్రి, రవి, వేమయ్య, వేమా రాజా,వి నయ్ ,కాంతమ్మ ,హన్సిక రెడ్డి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర రెడ్డి తదితరులు శుభా కాంక్షలు తెలిపారు.

33వ వార్డులో వితంతు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర వ్యాప్తంగా లక్ష వితంతు పింఛన్ల పంపిణీ పండుగ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 221 వితంతువులకు వితంతు పింఛన్లను పంపిణీ చేశారు. అందులో భాగంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశాల ప్రకారం 33వ వార్డులో సచివాలయి సిబ్బంది చేతుల మీదుగా అర్హులకు పింఛన్‌లను పంపిణీ చేయడం జరిగిందని టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ఏదైతే ఉందో ఆ మాటను తప్పకుండా నిలబెట్టుకుంటారని తెలిపారు. ఈరోజు అమరావతిని అభివృద్ధి చేస్తూ చెప్పిన సూపర్ సిక్స్ హామీల కన్నా కొత్త పథకాలను ప్రవేశపెడుతూ ఈ ప్రభుత్వం సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యకు పెద్ద పీట వేస్తూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు స్కూళ్లకు వస్తున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు బస్సు చార్జీలకు నెలకు 600రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తారని అన్నారు. నాయకులు అచ్చుకట్ల హుస్సేన్ సాబ్, 33వ వార్డు అధ్యక్షులు పాలగిరి దావూద్, టీఎన్టీయూసీ జిల్లా నాయకులు జహీరుద్దీన్, బీసీ నేత మోత్కూర్ లక్ష్మి నారాయణ, ఐ టిడిపి రహమాన్‌లు పాల్గొన్నారు.

తులసిరెడ్డికి జన్మదిన శుభాకంక్షలు తెలిపిన నజీర్ అహ్మద్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా.నర్రెడ్డి తులసీరెడ్డికి శుక్రవారం నాడు వేంపల్లిలోని ఆయన స్వగృహంలో పూల నజీర్ అహ్మద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తులసీరెడ్డిని శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. తులసీరెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీలానీ బాష, యస్‌యండి అలీ, ఖాజావీర్, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వెలుగు సంఘమిత్ర అనిత మృతి

విశాలాంధ్ర-పీలేరు: పట్టణంలోని ఎల్లమంద క్రాస్‌లో నివాసం ఉంటూ పీలేరు వెలుగు సంస్థలో వివో 25కు సంఘమిత్రగా అనిత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఉండేది అనారోగ్యంతో గత కొద్దిరోజులుగా తిరుపతి ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుంది ఇటీవల గుండె శస్త్ర చికిత్స (ఓపెన్ హార్ట్ సర్జరీ) కూడా చేశారు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత పీలేరులో ఎల్లమంద క్రాస్‌లో వారి స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటూ ఉన్నది ఈ తరుణంలో అకస్మాత్తుగా నాలుగు గంటల సమీపంలో మృతి చెందినట్లు అనిత భర్త ఆనంద నాయక్ తెలిపారు విషయం తెలుసుకున్న స్థానికులు బంధుమిత్రులు ప్రజా ప్రతినిధులు, పీలేరు వెలుగు ఏపిఎం జవహర్ బాషా, వెలుగు సీసీలు, సంఘమిత్రలు, గ్రూప్ సభ్యులు అక్కడికి వచ్చి అనిత మృతదేహానికి కన్నీటి వీడ్కోలు తెలిపారు వారి కుటుంబ సభ్యుల అర్చనా దాలతో ఎల్లమంద క్రాస్ మూగబోయింది. శుక్రవారం ఉదయం కెవి పల్లి మండలం వగళ్ల తాండ నందు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు మృతురాలు అనిత భర్త ఆనంద్ నాయక్ తెలిపారు.

కష్టాలకు వెరవక.. లక్ష్యాన్ని మరవక...

- పట్టుదలతో ఉద్యోగాలు సాధించిన యువకులు

విశాలాంధ్ర-సింహాద్రిపురం: కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుష లవుతారు అన్నాడు ఆ కవి ఆ కలను నిజం చేసుకున్నారు ఈ యువకులు వీరంతా ఆర్థికంగా అంతంతమాత్రంగా ఉన్న కుటుంబాలకు చెందిన యువకులు చిన్నతనంలోనే తల్లిదండ్రులలో ఒకరిని కోల్పోయి తల్లి పడుతున్న కష్టాన్ని చూసి సింహాద్రిపురం మండలం వై కొత్తపల్లి గ్రామానికి చెందిన చీమల చిన్న శంకర, నాగరత్నమ్మ దంపతుల కుమారుడు చీమల అశోక్ శుక్రవారం నాడు వెలువడిన పోలీస్ ఫలితాలలో సివిల్ కానిస్టేబుల్ కొలువుసాధించారు. విశాలాంధ్ర ఎలకరించగా ఆయన మాటల్లో 1998లో మా నాన్నగారు నా చిన్నప్పుడే మరణించారు. ముగ్గురం అన్నదమ్ములం మా పెద్దన్న మారుతి సింహాద్రిపురంలో ఫోటో స్టూడియో తో జీవనం సాగిస్తున్నాడు. మా రెండో అన్న ఆంజనేయులు 2016లో వెలువడిన పోలీస్ రిక్రూట్మెంట్లో కొలువు సాధించి ప్రస్తుతం పులివెందుల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. నా చిన్నప్పుడు మా నాన్న చనిపోవడంతో అప్పటినుంచి మా తల్లి పడుతున్న కష్టాన్ని చూసి, ఎలాగైనా ఉద్యోగం సాధించాలని కోరిక నాలో మొదలైంది. మా అమ్మ వ్యవసాయం చేస్తూ ,వ్యవసాయ కూలి పనులకు వెళుతూ మా ముగ్గురు అన్నదమ్ములను కష్టపడి చదివించింది .మా కుటుంబాని కష్టాల నుంచి గట్టెక్కించాలని ఉద్యోగం సాధించాలనుకున్న ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు అన్ని ప్రభుత్వ పాఠశా లలోని చదివాను. మా కోసం అహర్నిశలు కష్టపడిన మా తల్లిని బాగా చూసుకోవడమే తమ ధ్యేయమన్నారు.

పోలీస్ కావాలని లక్ష్యం

సింహాద్రిపురం మండలం సింహాపురం గ్రామానికి చెందిన తండ్రి మదర్ వల్లి, రహ్మద్ద్ బి కుమారుడు షేక్ రఫీ పోలీస్ కొలువును సాధించారు. నాన్న టైలర్, అమ్మ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ ఎంతో కష్టపడి నన్ను చదివించారు నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆరు సంవత్సరాల నుంచి కష్టపడి కొలువును సాధించాను. గతంలో ఢిల్లీ పోలీస్ ఎంపికయ్యాను ఈవెంట్స్ కు వెళ్లలేక చేయి జారిపోయింది. ఎలాగైనా ఈసారైనా పోలీస్ కొలువు సాధించాలని ఎంతో శ్రమపడి ఇష్టంతో కొలువును సాధించాను. ఈ కొలువు సాధించడానికి సహకరించిన అమ్మానాన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.

కలప రవి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలప రవి పుట్టినరోజు అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబు రెడ్డి, పీలేరు జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్, ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, జనసేన కార్యకర్తలు పాల్గొని ఆయన పుట్టినరోజు సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కలప రవి పుట్టినరోజు సందర్భంగా పేదలకు నాలుగు రోడ్ల కూడలిలో పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్‌కుమార్ రెడ్డి, (కంచి సూరి) మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర, ఎన్ఎంయు నేషనల్ మజ్దూర్ యూనియన్ పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు, పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ప్రముఖ నాయకులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, పోలిశెట్టి సురేంద్ర, రామకృష్ణారెడ్డి, యువ నాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి, రెడ్డి ముని, వెంకీ,సురేష్, తూగంటి రెడ్డప్ప, రమేష్, సురేష్,జనసేన నాయకులు వి. పల్లెపు మోహన్ కృష్ణ, టి.గురు మోహన్, ధన శేఖర్, చిరంజీవి, ధనుంజయ, సుబ్బయ్య, నవీన్ రాజేష్, ప్రజా ప్రతినిధులు కూటమి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ విద్యాయాత్రకు అభినయశ్రీ ఎంపిక

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండలానికి గర్వకారణంగా జెడ్‌పీహెచ్ఎస్ సింహాద్రిపురం విద్యార్థిని కార్పాటి అభినయశ్రీ శ్రీలంక విద్యా పర్యటనకు ఎంపికైంది. ఈ అంతర్జాతీయ విద్యా పర్యటనకు ఎంపికైన అభినయశ్రీని మాజీ జెడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన స్నేహితులు సహకారం అందించారు. సింహాద్రిపురంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో మండలంలోని అన్ని జెడ్పీ హైస్కూల్స్, కెజిబివి పాఠశాలలు పాల్గొన్నాయి. ప్రతి పాఠశాల నుండి ఒక్కో విద్యార్థి ఎంపిక అయ్యే అవకాశం లభించింది.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ 5న ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లు రద్దు చెయ్యాలని కోరుతూ ప్రజా సంఘాలు ఆగస్టు 5న చేయతలపెట్టిన, ప్రభుత్వ కార్యాలయాల ముందు జరుగు ధర్నాకు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు క్రిష్టప్ప, సిపియం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లె పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ ప్రారంభించిన స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ చార్జీల తో పాటు సెకి ఒప్పందం, అదానికి భూముల అప్పగింత వంటి విధానాలను చంద్రబాబు కూడా కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరి ప్రభుత్వాలకు తేడా లేదని, ప్రధాని నరేంద్రమోడీ చేతిలో ఇద్దరూ కీలుబొమ్మలుగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 5న ప్రజాసంఘాల ఐక్య వేదిక నిర్వహించు ధర్నా కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు నాగరాజు, వాల్మీకి సంఘం నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డిది అక్రమ అరెస్టు

విశాలాంధ్ర-పీలేరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని లిక్కర్ స్కాం పేరిట కూటమి ప్రభుత్వం అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి ఖండించారు. లిక్కర్ కేసు పేరిట మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. మిథున్ రెడ్డిని వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

నక్కలదిన్నెలో పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లె: మండలంలోని నక్కలదిన్నె కాలనీలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులచే యన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించబడింది. టీడీపీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు గురుమూర్తి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు మల్లికార్జున రెడ్డి, స్థానిక నాయకులు నాదెళ్ళ శివన్న,రెడ్డి షంషీర్‌లు వృద్ధులకు పింఛన్లు అందజేశారు.

టమోటా పంట ధ్వంసం పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-రామసముద్రం: టమోటా పంట ధ్వంసం చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధిత రైతు శుక్రవారం తెలిపారు. మండలంలోని మూగవాడి పంచాయతీ గొల్లపల్లికి చెందిన హరికృష్ణ గ్రామ సమీపంలో రెండు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని టమోటా పంట సాగు చేశాడు అయితే గడచిన గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎకరం టమాట పంటను ధ్వంసం చేశాడని తెలిపారు. పోలీసులు తన న్యాయం చేయాలని విజ్ఞప్తి విజ్ఞప్తి చేశాడు

ఫలితాల్లో ప్రభంజనం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం (ఎంబీఏ) విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేషమైన విజయాన్ని అందుకున్నారు. ఇటీవల యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, అగ్ర స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ బి.అమృత 85 శాతం మార్కులతో ప్రథమ ర్యాంకు, ఎస్.రుమానా 81.62 శాతం మార్కులతో ద్వితీయ ర్యాంకు, డి.శ్రావణి 81.12 శాతం మార్కులతో తృతీయ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగాములుగా నిలిచారని వెల్లడించారు. ఈ ఘన విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత, కళాశాల కల్పిస్తున్న విద్యా మౌలిక వసతుల ఫలితమని పేర్కొన్నారు. ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ శిక్షణలు, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు పఠనంలో అంకితభావం, క్రమశిక్షణ అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా.వి.వెంకట రమణ, మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, ఇతర అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. వారు మేనేజ్మెంట్ విభాగ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా తీసుకెళ్లే దిశగా కొనసాగుతామని పేర్కొన్నారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికప్పుడు విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో ముందుండి, విద్యార్థుల భవిష్యత్తుకు మేలైన వేదికగా నిలుస్తోందని,ఈ విద్యా సంస్థలో విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యవృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాలు కలిగినవారిగా తీర్చిదిద్దబడుతున్నారని తెలిపారు.

ఉమ్మడి సీనియారిటీ ప్రకారం ఎంఈఓ-1 నియామకాలు చేపట్టాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల సహాయకులను మాత్రమే ఎంఈఓ-1గా నియమించడాన్ని వ్యతిరేకిస్తూ ఉమ్మడి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, పిఆర్‌టియు సంయుక్తంగా కలిసి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ ఎంఈఓ 1 నియామకల్లో ఉమ్మడి సీనియారిటీని పరిగణలోకి తీసు కోవాలని కోరారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సహేతుకం కాదని అవసరమైతే ఉద్యమ కార్యచరణ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు మధుమతి,జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయరెడ్డి, జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, రాజారత్నం, జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు, వివిధ మండల బాధ్యులు మల్లికార్జున, వెంకటయ్య, మనోహర్, రాజా, కవిత, పిఆర్టియు జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

- వైసిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

విశాలాంధ్ర-రాయచోటి: సీఎం చంద్రబాబు మహిళలను, విద్యార్థులను మోసం చేశారని వైసిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ఆరోపించారు. పట్టణంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబును గెలిపించిన కుప్పం నియోజ కవర్గాన్ని ఇంతవరకు అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన తెలిపారు. చంద్రబా బు అధికారంలో రావడానికి ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తానని చెప్పి 14 నెల లకు గాను నేటికీ ఒక్కొక్క మహిళకు 21 వేల రూపాయలు బాకీపడ్డారు. అలాగే నిరుద్యో గులకు నిరుద్యోగాభృతి, రైతులకు 20 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు, చేనేతలకు, రజకులు నాయి బ్రాహ్మణులకు మత్స్యకారులకు ఏడాదికి 20,000, బీసీలకు 50 ఏళ్లకు పింఛను, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తానని చెప్పి కేవలం కొంతమ ందికే ఒక్క సిలిండర్ ఇచ్చి చేతులు దులు పుకొని అన్నీ చేసేసామని కూటమి నాయకు లు చెప్పుకొని తిరుగుతున్నారన్నారు. జగన్మో హన్ రెడ్డిని, ప్రజలను కలవనీయకుండా ఎన్నో చెక్పోస్టులు పెట్టిన ఎన్ని లారీచార్జీలు చేసిన ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు బుద్ధి తెచ్చుకొని తప్పుడు కేసులు బనాయించడం మానుకొని జగన్మోహన్ రెడ్డిని ప్రజలతో మమేకం చేసి ఆయనకు పోలీస్ రక్షణ కల్పించి మీరు చెప్పిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని అన్నారు.

ఎన్నికల వాగ్దానాల అమలులో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-రామసముద్రం: కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలమైందని మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నిసార్ అహ్మద్ ఆరోపించారు శుక్రవారం ఆయన రామసముద్రం మండలంలోని చొక్కాండ్లపల్లి మూగవాడి మినికి పంచాయతీలలో విస్తృతంగా పర్యటించారు రీ కాల్ చంద్రబాబు అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి తర్వాత హామీల అమలులో ప్రజలను వంచిస్తున్నారని మండిపడ్డారు అక్రమ అరెస్టులు ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని దుయ్యబట్టారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను 100% పూర్తి చేసి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ కేశవరెడ్డి జెడ్పిటిసి రామచంద్రారెడ్డి ఎంపీపీ కుసుమకుమారి వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కనగాని గేవన్న సుజ్ఞాన మూర్తి సుబ్బారెడ్డి వాసుదేవరెడ్డి నాగరాజు బీసీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డి వీరే గౌడ్ యూత్ అధ్యక్షుడు బాలాజీ మహబూబ్ బాషా శివ కృష్ణప్ప నారాయణస్వామి సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

సిట్ దర్యాప్తు కోరడం నేరమా.?

- మీడియా సమావేశంలో ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె రూరల్ మండలం, బుద్ధునికొండపై బుద్ధుని విగ్రహం తలనరికి ధ్వంసం చేసిన దుర్ఘటనపై దర్యాప్తుకు, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం నేరమా.? అని, శుక్రవారం మదనపల్లె ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో వామపక్ష పార్టీలైన సీపీఎం, వీసీకే మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలు ప్రశ్నించారు. చిన్నపిల్లల ఆటలో బుద్ధుడి విగ్రహం తల విరిగిపోయిందని, ఇది ఇద్దరు ముస్లిం మైనర్ పిల్లలు చేశారని, వారిలో ఒకరికి మతి స్థిమితం లేదని, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియా సమావేశంలో చెప్పారని, అది నమ్మే విధంగా లేకపోవడంతో, తాము సిట్ దర్యాప్తు కోరుతున్నామని, అలాకోరడం కూడా పెద్ద నేరమైనట్లు ఎస్పీ ఆగ్రహంతో ఊగిపోతున్నారని, ఆయన ఎందుకలా ప్రవర్తిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఎస్పీ నిరంకుశ వైఖరిపై స్పందించి, ఆయనపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు, వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల మోహన్, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) రాష్ట్ర కార్యదర్శి టి.ఎ. పీర్ బాషా, రాష్ట్ర గిరిజన సమాఖ్య (ఆర్జీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేటి దివాకర్, వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొదల నరసింహులు, వాల్మీకి మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ బాబు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు కోసం

- కడప నగరంలో ర్యాలీ నిర్వహించిన ప్రజా సంఘాల నాయకులు

విశాలాంధ్ర-కడప రూరల్: ఆగస్టు 5 విద్యుత్ భవనం ధర్నా జయప్రదం చేయండి స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని పెంచిన ఇంధన సర్దుబాటు చార్జీలు ఉపసంహరించు కోవాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కడప 7 రోడ్లు సర్కిల్ గోకుల్ సర్కిల్ వన్ టౌన్ మీదుగా ఆర్టిఓ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ కరపత్రాల ప్రచారం నిర్వహించారు. అనంతరం వామపక్ష కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు నాగ సుబ్బారెడ్డి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాన్ని తక్షణమే ఆపకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెరవేసే టైం ఆఫ్ డే టార్ఫ్ విధానాన్ని చిరు వ్యాపారులకు సైతం అమలు చేస్తామని ప్రకటించడం దారుణమని వారు తీవ్రంగా విమర్శించారు. రోజు వారీ డిమాండ్ ను బట్టి చార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఈఆర్సీ అనుమతించడం దారుణమని ఆయన అన్నారు. సోలార్ విద్యుత్తు యూనిట్ 1.99 కి టెండర్లు పడిన రోజుల్లో సెకీతో 2.49 రూపాయలకి కొంటామని ఒప్పందం చేసుకోవడం సరైనది కాదన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రామ్మోహన్ వెంకట శివ దస్తగిరి రెడ్డి మద్దిలేటి సుబ్రహ్మణ్యం చంద్రారెడ్డి వెంకటసుబ్బయ్య మల్లికార్జున రామకృష్ణారెడ్డి గోవిందు నరసింహ భాగ్యమ్మ పాల్గొన్నారు.

9న బాస్ నిరసనకు అనుమతి లేదు

విశాలాంధ్ర-మదనపల్లె: ఈనెల 9వ తేదీన భారతీయ అంబేడ్కర్ సేన ఛలో మదనపల్లె నిరసన ర్యాలీకి అనుమతి లేదని డిఎస్పి మహేంద్ర స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐలు కళా వెంకటరమణ, రామచంద్రలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ బుద్ధునికొండ లో బుద్ధుని తల తొలగింపు విషయంలో ఇద్దరు చిన్నారులు చేసిన ఆకతాయి పనేనని కేసును ఛేదించడం జరిగిందన్నారు. పిల్లల తల్లిదండ్రులతో కూడా ఎస్పీ సమావేశం ఏర్పాటు చేసి కేసు రివీల్ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ భారతీయ అంబేడ్కర్ సేన తన సొంత ప్రయోజనాల కోసం లా అండ్ ఆర్డర్ ను తప్పుదోవ పట్టిస్తూ చట్టాన్ని చేతిల్లోకి తీసుకొని నిరసన దీక్షలకు పిలుపునివ్వడం తగదన్నారు. కావున చలో మదనపల్లె కార్యక్రమానికి ఎలాంటి అనుమతి లేదని, ఈ మేరకు 19 మందిని గుర్తించి వారికి నోటీసులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా నిరసన ర్యాలీలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - బద్వేలు : మున్సిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి , కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు మున్సిపల్ వార్డుల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తూ, గడప గడపకు వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పెన్షన్‌లు, వాటి అమలు విధానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తు పింఛన్ల పంపిణీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టారు వృద్ధులు, దివ్యాంగులు, వికలాంగులు, నిరుపేదలకు భరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

రామాయపల్లె గ్రామవాసి సివిల్స్ కానిస్టేబుల్‌గా ఎంపిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సివిల్స్ ఫలితాలలో ఓపెన్ లో 131 మార్కులతో రామయ్య పల్లె గ్రామానికి చెందిన గుర్రాల భాను ప్రసాద్ కానిస్టేబుల్‌గా ఎంపికవ్వడం గ్రామంలోని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, అందరూ కూడా మా అబ్బాయి 10 సంవత్సరాల నుండి పోలీసు ఉద్యోగం కోసం నిరంతరం కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యమం పొందడం గర్వించదగ్గ విషయమని ప్రతి ఒక్కరు కూడా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. తల్లి సంపూర్ణమ్మ పట్టుదలతో, తండ్రి బాల ఓబయ్య ప్రోత్సాహంతో, అన్న ప్రసాద్ సహకారంతో మా కుటుంబానికి ఈ ఉద్యోగం పొందడం ఎంతో ఆనందంగా ఉందని వారన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - బద్వేలు : పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలోని బయనపల్లె లో శుక్రవారం, "ఫ్రైడే డ్రై డే " కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమురికి కాలువల వల్ల అనారోగ్యం, బయట తోపుడు బండ్ల పైన ఈగలు వాలిన ఆహార పదార్థాలను తినడం తగ్గించాలి, కూల్డ్రింక్స్ బదులు టెంకాయ నీళ్లు, పండ్ల రసాలు,మజ్జిగ తీసుకోవడం, కాచి వడకట్టిన నీటిని త్రాగటం, వలన డై యేరియా రాకుండా కాపాడుకోవచ్చు, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం వలన దోమలను పూర్తిగా నివారించడం వలన, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు జ్వరం మొదలగునవి, రాకుండా ఉండవచ్చని ,ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ (జిల్లా మలేరియా అధికారి) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో తొట్లు, పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వం ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, ఏఎన్ఎంలు అఖిలభాను, గంగాదేవి, హెడ్మాస్టర్ రేచల్ రాణి, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని సిఐ కె హెమసుందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం విజ్ డమ్ హైస్కూల్ లో 9, 10 తరగతి బాలికలకు జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వలన జీవితంలో ఆరోగ్య పరంగా చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందన్నారు.బాల్య వివాహాలు జరిగే సూచనలు ఉంటే తక్షణం స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులకు,అంగన్ వాడి కార్యకర్తలకు, పోలీసులకు రహస్య సమాచారం అందించి సహకరించాలని కోరారు.ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కల్పించారు. అల్లరి మూకలు ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 సమాచారం అందించి రక్షణ పొందవచ్చున్నారు.బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి హైస్కూల్ కు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమానికి ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడు ని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నేడు 218285 పింఛన్లను అందిస్తున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఈ నెల నుండి 3987 నూతన వితంతు పింఛన్లు మంజూరు చేశామని గత నెల వరకు 2,14,298 పింఛన్లు అందజేయబడేవని ఈ నెల నుండి వీటికి అదనంగా వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,18,285 పింఛన్లను ఆగస్టు ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దనే అందజేయబడుతున్నాయన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగానే పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, థోమస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్.ప్రసాద్ రెడ్డి బి.మఠం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లైన లింగాలదిన్నెపల్లె, తోట్లపల్లె, నరసన్నపల్లె, కందిమల్లాయపల్లె, కొత్త బస్వాపురం, యాదవపాలెం, సోమిరెడ్డి పల్లె, రవీంద్రనగర్, గుండాపురం, టి.చౌదరివారిపల్లె, దేవనగరం, కేశవాపురం, పూండ్లచెన్నుపల్లెల్లో చదువుతున్న బాలబాలికలు 496 మందికి ఉచితంగా 1860 నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి. మఠం మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందిమల్లయపల్లె లో హాజరై పిల్లలకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రమాదం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు శ్రీకృష్ణదేవరాయ నగర్ 3 వీధి లో రోడ్డు వేసిన కాంట్రాక్టర్డ్రైనేజీ క్లీనింగ్ కోసమని రోడ్డు మధ్యలో గుంత త్రవ్వివానిపై ఎటువంటిమూత వేయకపోవడంతో నిత్యం అక్కడ ఏదో ఒక వాహన ప్రమాదానికి గురవుతుందని స్థానికులు ప్రజలు వాపోతున్నారు ఆ దారి నుండి వచ్చే ఆటోలు, ద్విచక్ర వాహనాలు గుంతలో పడి ప్రమాదాన్ని గురవుతున్నాయని అంటున్నారుఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ఏదైనా, నాయకులు ఏ పార్టీ వారైనా

ప్రజా సేవ ఆగకూడదు

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వం ఏదైనా, నాయకులు ఏ పార్టీ వారైనా ప్రజా సేవ ఆగకూడదు అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఇర్ఫాన్ బాష పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల దగ్గరికి వెళ్ళి పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారవచ్చు కానీ నాయకులనే వారు ఏ పార్టీల్లో ఉన్న ప్రజా సేవ చేయాలని అన్నారు. ప్రజా సేవ చేయాలనుకున్నప్పుడు పార్టీలతో, అధికారంతో సంబంధం లేకుండా ప్రజాక్షేత్రంలో ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలియజేశారు. పెన్షన్ అర్హత ఉన్న వారి దరఖాస్తులు స్వీకరించి నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నాకు పింఛన్ ఇప్పించండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : రంగసముద్రం గ్రామ పంచాయతీలోని షేక్ నజీర్ ఉన్నిసా అను వితంతురాలు మా భర్త చనిపోయి దాదాపు 3 సం.. అవుతున్న ఈ నెలలో వస్తది రేపు నెలలో వస్తది అని నన్ను తిప్పుకుంటున్నారని వృద్ధురాలు కన్నీటిపర్యంతంతో మా దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను చాలా పేదరాలిని నా భర్త చనిపోయి కూలి పని చేసుకుని బ్రతుకుతున్నాను. నా భర్త పింఛన్ నాకు మార్చమని మూడు సంవత్సరం నుండి తిరుగుతున్న నాకు పింఛన్ రావుటకు సహకరించలేదని సచివాలయ ఉద్యోగులకు పైన ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై సచివాలయ ఉద్యోగులను వివరణ కోరగా లిస్టులో పేర్లు ఉన్నవి కానీ ప్రభుత్వం నుండి డబ్బులు రావటం లేదని ఇలా మా పంచాయతీలో దాదాపు 75 మందికి రావాల్సి ఉందని వారు సమాధానం ఇవ్వడం జరిగినది.. ఇవే కాకుండా ఈ విధంగా దాదాపు రంగసముద్రం గ్రామపంచాయతీలో 75 మంది వితంతులకు, వృద్ధులకు, పింఛన్లు రావడంలేదని ఇలాంటివి జిల్లాలో దాదాపు 2700ఉన్నాయని జిల్లా కలెక్టర్ దయవుంచి వెంటనే వీరికి పింఛన్లు వచ్చే విధంగా ప్రభుత్వం ద్వారా సహాయం చేస్తారని వీటి విషయంపైన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

కెఎస్ఆర్ఎమ్ ఆధ్వర్యంలో రిమ్స్ నందు అన్నదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భావనతో కడప రిమ్స్ నందు ప్రతి మంగళవారం, శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కందుల విద్యాసంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. వారి తండ్రి జ్ఞాపకార్థం 2024 నవంబర్ నుంచి అన్నదాన సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.కడప జిల్లా సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం, తమ వారి వైద్య సహాయార్థం మరియు తమకు తెలిసిన వారిని పలకరించడం కోసం వచ్చి తమ దగ్గర ఉన్న డబ్బు సరిపోక ఇబ్బంది పడే వారికి సమయానికి ఆహార అందించాలనే ఉద్దేశంతో వారి అవస్థని గమనించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతీ వారం సుమారుగా 1000 భోజన పొట్లాలు, మనిషికి 2 వాటర్ ప్యాకెట్లు పంచుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రిమ్స్‌లో మార్చురి వార్డ్ దగ్గర్లో గల మెంటల్ రీహాబిలిటేషన్ సెంటర్ నందు 70 మందికి అదనంగా పంచుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా తమ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతీ వారం 10 మంది భోజన ప్యాకెట్ ప్యాకింగ్ వితరణ సమయానికి రిమ్స్ నందు సహకరిస్తున్నారు అని తెలిపారు.

జూనియర్ లైన్మెన్ అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-గాలివీడు:తూముకుంట గ్రామం ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన మూడే బద్దె నాయక్ కుమారుడు రవి నాయక్(25) జూనియర్ లైన్మెన్ కనిపించకపోవడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీ బుధవారం రాత్రి 9 గంటలకు రవి నాయక్ ఇంటి నుండి వెళ్లిపోయాడన్నారు.ఈయన కడప సికే దిన్నె మండలంలో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తూ మీటరు దారుల వద్ద కరెంటు బిల్లులు రూపంలో దాదాపు రూ.3 లక్షల వరకూ అప్పులు చేసి అవి చెల్లించలేక వెళ్లిపోయినట్లుగా వారు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది, వారి జీవితానికి సార్థకత తీసుకొచ్చే ఉపాధ్యాయ వృత్తి మహోన్నత మైనదని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాండ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడు కుదుముల రామకృష్ణ రెడ్డి పదవీ విరమణ సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ గురువు స్థానం తల్లిదండ్రుల కంటే ముఖ్యమైందన్నారు. ఎం తోమంది పేద విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేని దని కొనియాడారు. అనంతరం ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాధ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి మాట్లా డుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ఉద్యో గంలో చేరిన రోజే రిటైర్మెంట్ తేదీ కూడా ఖరారు అవుతుందని దానికి చింతించవల సిన అవసరం లేదన్నారు. అయితే వారు పనిచేసిన చోట వారి సేవలను గుర్తించుకు నేలా ఆపదవికి వన్నె తీసుకురావాలని ఆకా ంక్షించారు. అనంతరం పదవీవిరమణ పొం దిన రామకృష్ణ రెడ్డి సేవలను కొనియా డుతూ ఆ దంపతులిరువురినీ పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపా ధ్యక్షులు బాలగంగిరెడ్డి, పి.రామణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, యూ టీఎఫ్ జిల్లా నాయకులు జాబీర్, నూలివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, సదాశివ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జమ్మలమడుగు నియోజకవర్గంలోని గూడెం చెరువు గ్రామం లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కడప విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట ఆయన తనయుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఈ నెల 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను పండుగ వాతావరణంలో కన్నుల పం డుగగా నిర్వహించి విజయవంతం చేయాల ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేం ద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శు క్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే ందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారు లకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవ ంతం చేయాలన్నారు. జెండా వందన కార్య క్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, వేదికను అందంగా అలంక రించాలని పోలీస్ అధికారులను ఆదేశిం చారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదా నంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహ ణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి వెంకట రత్నం, డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

- టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని టిడిపి ఇన్చార్జ్ భూ పేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జ మ్మలమడుగు పట్టణంలోని నాను బాల ఎల్లప్ప ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజక వర్గ కార్యకర్తల సమావేశంలో భూపేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా భూపేష్ మా ట్లాడుతూ 2019 2024 మధ్యలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందని అందులో భాగం గానే ప్రజా వేదికను నేల కూల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు మొదటి సంతకం డీఎస్సీ పైనే పెట్టి గతంలో ఎప్పుడు లేని విధంగా 16430 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ఈ నెలలోనే ఉద్యోగా లు కూడా ఇవ్వడం సీఎం చంద్రబాబుకు సాధ్యమని అన్నారు.సూపర్ సిక్స్ లో భాగం గా పెన్షన్ పెంచడం, మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ, అలాగే ఈ నెలలో నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకి చెందుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి రివర్స్ టెండర్స్ పేరుతో రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల కు గురి చేశారని ఆరోపించారు. టిడిపి నాయకులను కార్యకర్తలను అనేక ఇబ్బందుల కు గురిచేసి తప్పుడు కేసులు పెట్టి జైల్లో జైలుకు పంపించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని నాటి పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అందుకే రాష్ట్రంలోని యువత రైతులు మరియు ప్రజలు పట్టుదలతో 2024లో సీఎంగా చంద్రబాబు కావాలని సంకల్పంతో మళ్ళీ చంద్రబాబుకి పట్టం కట్టారని అన్నారు. గత ప్రభుత్వం లో మైలవరం మండలంలో 1000 మెగావాట్ల విద్యుత్ పనులు జరగగా విద్యుత్ ఉత్పత్తి మాత్రం పూర్తి కాలేదని చం ద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇప్ప టికే 750 మెగావాట్ల విద్యుత్తి ఉత్పత్తి అవుతో ందని సోలార్ పరిశ్రమంలో భాగంగా నిరు ద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పి ంచామని అన్నారు. మైలవరం మండలంలోని వద్దిరాల గ్రామంలో 1996వ సంవత్సరంలో ఎసిసి సిమెంట్ పరిశ్రమ పేరుతో రైతుల నుండి తక్కువ రేటుకే భూములు కొని నేటి వరకు కూడా పరిశ్రమ నిర్మించలేదని వెంటనే వాటిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబును కోరారు. అ లాగే గండికోట పర్యాటక ప్రాంతాన్ని అభివృ ద్ధి ప్రణాళికలను త్వరగా కార్యచరణలోకి తేవాలని, జమ్మలమడుగు నియోజకవర్గంలో నిర్మించి తలపెట్టిన ఉక్కు పరిశ్రమను కూడా త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసు కొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయా లని సీఎంను కోరారు. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎసిసి రైతులకు వీలైనంత త్వరగా న్యాయం చేస్తామ ని హామీ ఇచ్చారు. ఉక్కు పరిశ్రమ సంబం ధించి ఇప్పటికే నిధులు కూడా విడుదల చేయడం జరిగిందని వీలైనంత త్వరగా పరి శ్రమ పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గండికోట పర్యా టక ప్రాంతంలోకి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అభివృద్ధి కార్యక్రమా లకు పూర్తి సహకారం అందిస్తామని భూపేష్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మినిస్టర్ సావిత్రమ్మ, టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి చరిత బిల్డర్స్ అధినేత చే రెడ్డి చెన్నకేశవరెడ్డి, నాయకులు వెంపలాకు సూర్య పెద్దిరాజు యాదవ్ కొండయ్య యాదవ్ మాజీ ఎంపీటీసీ నరసింహులు బాలరాజు యాదవ్ బాల హుస్సేన్ రెడ్డి శనివారం శ్రీనివాసులు రెడ్డి మండల కన్వీనర్ చిన్నపాపిరెడ్డి క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి దోడియం రవీంద్రనాథ్ రెడ్డి నీలికంట రెడ్డి మరియు భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నిషేధ సమయంలో చేపల వేట సాగిస్తే చర్యలు తప్పవు

- మత్స్యకారులను హెచ్చరించిన ఎఫ్డిఓ సుబ్బ నరసయ్య
- విశాలాంధ్ర కథనంతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర-గాలివీడు: జులై, ఆగస్ట్ మాసా లు నిషేధ సమయంలో చేపల వేట కొన సాగిస్తే చర్యలు తప్పవని ఎఫ్ డిఓ సుబ్బ నరసయ్య మత్స్యకారులను హెచ్చరించారు. ఈనెల 30 వ తేదీ బుధవారం విశాలాంధ్ర దినపత్రికలో "నిషేధాజ్ఞలు ఉల్లంఘన" శీర్షికతో వెలువడిన కథనంతో జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో హుటాహుటిన మత్స్యశాఖ అధికారులు శుక్రవారం వెలిగల్లు జలాశ యాన్ని పరిశీలించి, మత్స్యకారులు, విక్రయ దారులను హెచ్చరించామన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చేపలు గుడ్లు పెట్టి పిల్లలు పునరుత్పత్తి చేసే సమయంలో ఎవ్వరూ చేపల వేట సాగించరాదన్నారు. అనంతరం రెవెన్యూ,పంచాయతీ, పోలీసు అధికారులను కలసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విలేజ్ ఫిషన్ రీష్ అసిస్టెంట్ రామాంజి నాయక్ పాల్గొన్నారు.

క్యాడర్ సమావేశంలో ఎర్రగుంట్ల శ్రేణులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడు గులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శు క్రవారం నిర్వహించిన క్యాడర్ సమావేశానికి ఎర్రగుంట్ల ప్రాంతానికి చెందిన పలువురు శ్రేణులు హాజరయ్యారు. పసుపు చొక్కాలు ధరించి మెడలో సభ్యత్వ కార్డులు వేసుకొని పలువురు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో కోడూరు గ్రామానికి చెందిన శివ శంకర్ రెడ్డి, ఎర్రగుంట్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బీటెక్ రవి సతీమణి లతారెడ్డి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జడ్పీటీసీ స్థానానికి టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఆ మేరకు నామినేషన్ పత్రాలను కడప నగరంలో ఎన్నికల అధికారికి సమర్పించా రు. ఆమె నామినేషన్ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా మాజీ అధ్య క్షులు శశి భూషణ్ రెడ్డి, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డిలు హా జరయ్యారు. 2023 ఫిబ్రవరి 18వ తేదీన గ్రామంలో జరిగిన సిరిబండి దుర్ఘటనలో అప్పటి జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి దుర్మరణం చెందడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. ఈనెల 12వ తేదీన ఉప ఎన్నిక జరగను ంది. ఈ ఉపఎన్నిక సందర్భంగా వైసీపీ తరపున మహేశ్వర రెడ్డి భార్య ఉమాదేవి, తనయుడు హేమంత్ కుమార్ రెడ్డిలు నా మినేషన్ దాఖలు చేశారు. తాజాగా శుక్రవా రం టిడిపి తరపున బిటెక్ రవి సతీమణి లతారెడ్డి నామినేషన్ వేశారు. దీంతో పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక అటు వైసిపి ఇటు టిడిపి మధ్య ప్రధాన పోటీ కానుంది. విజయం కోసం ఎంపీ అవినాష్ రెడ్డి గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఇక టిడిపి గెలుపు కోసం బిటెక్ రవి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, మద్దూరు వెంకటరామిరెడ్డి, కూటమి నాయకులు సర్వ శక్తులు వడ్డుతున్నారు. ఈ ఉపఎన్నిక విజయంపై ఇరు పార్టీలు సవాల్ గా తీసుకున్నారు. సానుభూతి పనిచేస్తుందా లేదా టిడిపి సంక్షేమం పనిచేస్తుందా అన్న అంశం తేలాల్సి ఉంది. ఈ ఉపఎన్నికలో మరి ఎవరు గెలుస్తారో ఎన్నికల ఫలితం వచ్చేవరకు వేచి చూడాల్సిందే.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు:

కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు,
చక్రాయపేట, సిద్దవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం,
బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి,
కలకడ, కురబలకోట, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్,
తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్

వివరాలకు: 99855 89444